నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
సోమవారం 6 అక్టోబర్ 2025
పేజీలు 8



# మందు ఎవరిది...మత్తు ఎవరికి




✦ ఇన్నాళ్లు గుట్టుగా ఎలా ✦ వ్యాపారుల ఆధిపత్యం గుట్టు రట్టు చేసిందా
✦ రాజకీయ లబ్ధి కోసం విషయం పక్క దారి పడుతుందా? ✦ తప్పు ఎవరిది

రాజకీయాలలో సందు దొరికితే చాలు తిమ్మిని బమ్మిని చేసి అయినా లాభం పొందాలని కొందరు,అలాగే మన తప్పును ఎలా అయినా డైవర్ట్ చెయ్యాలి అంటే విషయం పక్కదారి పట్టించాలని నానా కష్టాలు పడుతున్నారు.ఇప్పుడు తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువులో దొరికిన భారీ నకిలీ మందు చుట్టూ బలా రాజకీయం నడుస్తుంది. అసలు ఇన్నాళ్లుగా గుర్తు రట్టు కాకుండా ఎవరూ వెళ్ళని ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున నకిలీ మందు తయారు పెద్ద సంచలనంగా మారింది.



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్ :** స్థానికుడు కాకపోయినా ఎక్కడో ఇతర ప్రాంతాల నుండి ఇక్కడ మద్యం వ్యాపారాలు లీజుకు చేసుకుంటూ బెల్ట్ షాప్ మోజులో ఎవరో చేసిన తప్పును తమకు అనుకూలంగా మార్చుకోవాలని కొందరు ప్రయత్నాలు సాగించడం చూస్తుంటే నకిలీ మందు ఎవరో తయారు చేస్తుంటే ఇక్కడ మంచి చేసే వారికి మత్తు ఎక్కించేలా వ్యవహరించడం చూస్తుంటే రాజకీయ దిగజారుడు వ్యవహారానికి అద్దం పడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**టిడిపి ఇంచార్జి పై ఆరోపణలు ఇందుకే :** నకిలీ మద్యం విషయంలో తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జి పై కొందరు పనిగట్టుకుని అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జ్ భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తు ఉండడం, ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో దూసుకు వెళ్తుండడంతో ప్రస్తుతం బయటపడ్డ నకిలీ మద్యం గబ్బును ఆయనకు చుట్టాలని చూస్తున్నారని, ప్రజల కోసం కోట్ల రూపాయలు సొంత ధనాన్ని ఖర్చు పెడుతున్న టిడిపి ఇన్చార్జి పై బురదజల్లేందుకు ఈ మద్యం సంఘటనను వాడుకుంటున్నారని, ఇప్పటికే తప్పు చేసిన వారు ఎవరైనా నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి శిక్షించాలని టిడిపి ఇన్చార్జ్ కోరడంతో మరి ఈ మాయదారి మందు ములకల చెరువులో గోడౌన్ అడ్డాగా ఇన్నాళ్లు నా కొన సాగింది అంటూ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అయితే నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ అయినంత మాత్రాన ఈ విషయాలు

మిగతా 2లో

## అన్నదాతలను నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీలోని కూటమి ప్రభుత్వం అన్నదాతలను నట్టేట ముంచిందని, రాజధాని, అమ రావతి,టమోటా రైతులకు చేసింది శూన్యమని ఎపి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కిసాన్ సెల్ చైర్మన్ కామన ప్రభాకరరావు ధ్వజమెత్తారు.ఆదివారం ఆయన మదనపల్లి పర్యటనకు విచ్చేశారు.ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై అనారోగ్యంలో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణా రెడ్డి స్వగృహానికి చేరుకొని పరామర్శించారు.అలాగే ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకొని తిరిగి ప్రజాక్షేత్రంలో రైతు సమస్యలపై పోరాడాలని ఆకాంక్షించారు. అనంతరం కదిరి రోడ్డులో జోయస్ హోటల్ నందు కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు రెడ్డి నిగార్ సుల్తాన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభాకర రావు మాట్లాడుతూ దేశంలో టమోటా రాజధానిగా గుర్తింపు పొందిన మదనపల్లి టమోటా మార్కెట్ యార్డులో రైతులు మూడంచెల దోపిడీకి గురవుతున్నారని ఆరోపించారు.టమోటా మార్కెట్లో

మిగతా 8లో

- రాజధాని,టమోటా రైతులకు ఒరిగింది శూన్యం
- కనీసం మద్దతు ధర కల్పించడంలో విఫలం
- కోల్డ్ స్టోరేజీ,పల్ప్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలి
- ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కిసాన్ సెల్ చైర్మన్ కామన ప్రభాకరరావు ధ్వజం




## ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చొరవ చూపండి

○ అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచనలు ○ ముదివేడు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదివారం మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ముదివేడు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందులో భాగంగా పోలీసులకు ఎస్పీ పలు సూచనలు అందజేశారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు,సీడి ఫైళ్లు,సీసీటీఎన్ఎస్ ఎంట్రీలు సమయానుకూలంగా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే పిటిషన్లు త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు.స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా

మిగతా 8లో



## చైతన్య సర్వీస్ సొసైటీలో ఘనంగా కార్తికేయ జన్మదిన వేడుకలు

– చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ యాజమాన్యం పద్మజ ఉదయ మోహన్ రెడ్డి కుమారుడు కార్తికేయ పుట్టినరోజు వేడుకలు ఆదివారం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా చిన్నారులు మరియు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పోషక విలువలతో కూడిన అన్నదాన వితరణ చేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా కార్తికేయకి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి వారి కుటుంబ సభ్యులకి మరియు వెలుగు ప్రత్యేక పాఠశాల యాజమాన్యానికి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో చైతన్య సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు ఎంపీ ఆనందన్,జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి తదితరులు పాల్గొన్నారు.



## ఓబిలి గ్రామంలో మతాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమం



**పెనగులూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఓబిలి గ్రామంలో శుక్రవారం మహబూబ్ సుభాని గ్యార్మీ గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులు షేక్.అలీ భాష, మాజీ సర్పంచ్ హబీబ్, షేక్. రషీద్, షేక్. బషీరా, షేక్. ఆరిఫ్, షేక్. గౌస్ బాషా, షేక్. మొహమ్మద్,జిఎస్.మొహిద్దిన్,షేక్.ఆసిఫ్,షేక్.తాహెర్ వీళ్లను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు,వీళ్ళుమాట్లాడుతూమహబూబ్ సుభాని గ్యార్మీ కొన్ని దశాబ్దాలుగా ఎంతో భక్తి శ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా గ్రామస్తులు ఏకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఇదే గాక మూడవరోజు ఆదివారం సదింపులు చేసి ప్రతి ఇంటికి ప్రసాదం చేరవేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.నరేంద్రబాబు, నాగేంద్ర, గణేష్, వేణు,షేక్. అలీ భాష, షేక్. గౌస్ బాషా,షేక్.తాహెర్, మాజీ సర్పంచ్ హబీబ్, షేక్. ఆసిఫ్, షేక్. మొహమ్మద్, షేక్.ఆరిఫ్,షేక్.బషీరా,జిఎస్.మొహిద్దిన్,షేక్.రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపీకి డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,షమీం అస్లాం సేవలు అమోఘం

– సన్మానించిన 10వ వార్డు కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,షమీం అస్లాం సేవలు వైఎస్ఆర్సిపికి అందించిన సేవలకు తగిన ప్రాధాన్యత లభించడం శుభపరిణామమని 10 వార్డు వైసీపీ కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి వైఎస్సార్సీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్,మాజీ ఏపీఎండిసి షమీం అస్లాం స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరుగా ఎన్నికైన వేళ మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో దేశాయ్ ఫంక్షన్ హాల్ నందు శనివారం ఘనసన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా వారి ఇరువురిని సుగుణ ఆంజనేయులు దంపతులు శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మదనపల్లికి తగిన ప్రాధాన్యతనిస్తున్నారని కొనియాడారు.దేశాయ్ తిప్పారెడ్డి,షమీం అస్లాంలకు పదవులు కేటాయించడంతో మదనపల్లి నియోజకవర్గంలో వైసిపి మరింత బలోపేతమవుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

# ఒంటిమిట్టలో ఘనంగా ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల వేడుకలు

– హిందుత్వం అనేది మతం కాదు ఇది జీవన ధర్మం





**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఒంటిమిట్టలోని దుర్గమ్మ గుడి ప్రాంగణంలో రాష్ట్ర స్వయం సేవక సంఘం (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. శతాబ్ది సంబరాల సందర్భంగా స్వయం సేవకులు, హిందూ సోదరులు, యువకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి , రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ వై.సి. సుబ్బరాయుడు అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఈ వేడుకలకు ప్రముఖ వక్తగా మాజీ వి హెచ్ పీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ రెడ్డి, కాగా మండల కార్యవహక్ వేణుగోపాల రాజు ,సంఘ మండల ప్రభారి గంగాధర్, మండల ప్రముఖ్ పలుకురు యానాదయ్య, చెరువు నీటి సంఘం అధ్యక్షుడు పాటూరు గంగి రెడ్డి, భాజాపా మండల శాఖ అధ్యక్షుడు భానుప్రకాష్ రాజు, బాలరాజు శివరాజు , స్వయం సేవకులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు.లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ“ఆర్ఎస్ఎస్ అంటే కేవలం ఒక సంస్థ కాదు, అది ఒక జీవన విధానం,” అని అన్నారు. 1925లో నాగపూర్‌లో డాక్టర్ హెడ్గేవార్ ప్రారంభించిన ఈ సంస్థ దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాంది పలికారని గుర్తుచేశారు. “దేశాన్ని బలపరచేది త్యాగం, సేవ, క్రమశిక్షణ. ఈ మూడు విలువలే ఆర్ఎస్ఎస్ ప్రాణాలు,” అని పేర్కొన్నారు. “దేశం ముందుకు సాగాలంటే సమాజంలోని ప్రతి హిందువు తన సంస్కృతిని తెలుసుకోవాలి, తన మూలాలను గుర్తించాలి. విదేశీ సంస్కృతుల ప్రభావం నుంచి మన యువతను రక్షించాలంటే ఆర్ఎస్ఎస్ భావజాలం అవసరం,” అన్నారు. “ఆర్ఎస్ఎస్ గత 100 సంవత్సరాలుగా ఎటువంటి రాజకీయ ఆశలు లేకుండా దేశ సేవలో నిలబడి ఉంది. సేవా కార్యక్రమాలు, విద్యా రంగం, గ్రామాభివృద్ధి, సహాయ కార్యక్రమాలలో తనదైన ముద్ర వేసుకుంది,” అని చెప్పారు. “ఆర్ఎస్ఎస్ అంటే కేవలం ఒక సంఘం కాదు, అది ఒక ఆధ్యాత్మిక శక్తి కేంద్రం. దేశమంతా సుస్థిరమైన సాంస్కృతిక విలువలతో, ధర్మపరమైన జీవన విధానంతో ఎదగాలని కోరుకునే ప్రతి భారతీయుడికి ఈ సంస్థ మార్గదర్శి,” అని అన్నారు. “డాక్టర్ హెడ్గేవార్ గారి ఆలోచనలతో మొదలైన ఈ సంస్థ, తరువాత గురుజీ గోల్వాల్కర్ గారి దార్శనికతతో మరింత బలపడింది. ఈ రోజు దేశంలోని ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో సేవా కార్యక్రమాల ద్వారా ఆర్ఎస్ఎస్ దేశ సమగ్రతకు పునాది వేస్తోంది. పాఠశాలలు, గోశాలలు, వైద్య సేవలు, విపత్తు సమయంలో సహాయ చర్యలు – ఇలా అనేక రంగాలలో స్వయం సేవకులు నిశ్శబ్దంగా పనిచేస్తున్నారు,” అని వివరించారు. “ఆర్ఎ ఎస్–ఎస్ శతాబ్దం అంటే 100 సంవత్సరాల సేవా యజ్ఞం. ఈ శతాబ్దపు యాత్రలో అనేక త్యాగాలు, కష్టాలు, విమర్శలు ఎదురైనా – సంస్థ తన దారిని మార్చుకోలేదు. దేశం పట్ల ప్రేమ, సంస్కృతి పట్ల గౌరవం, సేవ పట్ల నిబద్ధత – ఇవే సంస్థ బలాలు,” అని పేర్కొన్నారు. “విశ్వగురువుగా భారత్ తిరిగి అవతరించేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోంది. భౌతిక అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక విలువలు కూడా సమానంగా ఎదగాలని సంస్థ భావిస్తోంది. హిందుత్వం అంటే మతం కాదు, అది జీవన ధర్మం. ఈ సూత్రాన్ని ప్రపంచానికి చూపించడమే ఆర్ఎస్ఎస్ యొక్క పరమ లక్ష్యం,” అన్నారు. “యువత దేశ భవిష్యత్తు. ప్రతి యువకుడు తాను భారతీయుడనని గర్వపడే స్థాయికి చేరాలంటే, సేవా మనసు కలిగి ఉండాలి. ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలు ఆ దిశగా మార్గదర్శనం చేస్తున్నాయి,” అని ఆయన ఉద్ఘాటించారు. “100 సంవత్సరాల ఈ ప్రయాణం కేవలం గత చరిత్ర కాదు –ఇది భవిష్యత్తుకి మార్గదర్శక దీపం. ప్రతి భారతీయుడు ఈ శతాబ్దోత్సవాలను గర్వంగా జరుపుకోవాలి,” అని లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో వై.సి. సుబ్బరాయుడు మాట్లాడుతూ “హైందవ సమాజం ఏకం కావాలి. మన బలమే మన ఏకత. మతం, కులం, ప్రాంతం అనే భేదాలు లేకుండా మనం భారతీయులమని గర్వపడాలి,” అని పిలుపునిచ్చారు. యువతలో సేవాభావం పెంచే దిశగా ఆర్ఎస్ఎస్ పనిచేస్తోందని ఆయన ప్రశంసించారు.మండల కార్యవాహక్ వేణుగోపాల రాజు మాట్లాడుతూ“సమాజనిర్మాణంఆర్ఎస్ఎస్ యొక్కప్రధానలక్ష్యం.సేవా దృక్పథంతో ప్రతి గ్రామంలో స్వయం సేవకులు పనిచేస్తున్నారు,” అన్నారు.

# మందు ఎవరిది,,మత్తు ఎవరికి

(మొదటి పేజీ తరువాయి)

ఆయనకు తెలియాలని కానీ, ఆయన అనుమతి తీసుకోవాలని కానీ ఏమీ ఉండదు , అలాగే నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాలకు, వ్యాపారాలకు టిడిపి ఇన్చార్జితో సంబంధమే ఉండదు. ఎందుకంటే టిడిపి ఇన్చార్జ్ కాకుండా సాగుతున్న వ్యక్తి ఇటీవల కాలంలోనే రాజకీయాల్లో అడుగుపెట్టి, పోయిన ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందినా నియోజకవర్గంలో భారీగా మద్దతు కూడగట్టుకుంటున్నారు. అందుకే కావాలని ఎవరో కొందరు స్వార్థంతో చేసిన మద్యం వ్యాపారాన్ని టిడిపి ఇన్చార్జ్ మెడకు చుట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇప్పటికే పోలీస్ అధికారులు ఈ విషయంపై స్పష్టమైన అవగాహనతో ఉండడం, ముందుగా ఇందులో ప్రత్యక్షంగా పరోక్షంగా తెలిసి తెలియక ఎవరికి సంబంధం ఉన్న వారందరిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మొత్తానికి మద్యం వ్యాపారుల నకిలీ మద్యం గోల రాజకీయ రంగు పులుముకుంటూ వెళ్తున్నాయి. అయితే అతి త్వరలోనే అన్ని నిజాలు బయటపడితే మరి ఆరోపణ చేసిన వారు ఏం చేస్తారో వేచి చూడాలి.

## గిరిజన శ్రమజీవులకు కూటమి ప్రభుత్వం చేయూత

–టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బుక్కే మనోహర్ నాయక్



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** శ్రమజీవులకు,అన్నివర్గాలకి కూటమి ప్రభుత్వం చేయూతనిస్తోందని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బుక్కే మనోహర్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గిరిజన ఆటో డ్రైవర్లకు అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.15 వేల ఆర్థిక సహాయం నెరవేరిన ఆనందంలో గిరిజనులు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు.అసంఘటిత రంగంలో ఉన్న ఆటో కార్మికుల కోసం రాష్ట్ర కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం గిరిజన కుటుంబాల్లో ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతు ందన్నారు.గత వైసిపి హయాంలో రూ.10 వేలు,ఇచ్చి ఫైన్ల పేరుతో రూ.30 వేలు నొక్కార న్నారు.గుంతల రోడ్లు పోలీస్ కేసులు భారీగా డీజిల్ ధరలతో డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడ్డారని,నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రీన్ ట్యాక్స్ లు రోడ్డు టాక్స్ భయం లేదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రూ.1400 కోట్లతో రోడ్లను బాగుచేశాం,నాడు జగన్మోహన్ రెడ్డి ఆటో డ్రైవర్లకు ఏడాదికి పదివేల చొప్పున రూ.260 కోట్లు ఇస్తే ఎన్డీఏ కూటమి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏడాదికి రూ.15 వేలు చొప్పున రాష్ట్రంలో 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.435 కోట్ల భృతి అందజేస్తుందన్నారు.15 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిన సూపర్ హిట్ చేయడంతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గిరిజనులకు ప్రత్యేక మైన పథకాలు అభివృద్ధి చేస్తూ గిరిజనులకు ప్రత్యేక స్థానం ముఖ్యమంత్రి కల్పిస్తున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు దాడులు..

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో నకిలీ మద్యం తయారు చేస్తున్న గోడౌను రెండు రోజుల క్రితం ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపిన కేసులో 14 మందిపై కేసు నమోదు చేసిన అధికారులు 10 మందిని అదుపులోకి తీసుకోగా మరో నలుగురిని అరెస్టు చేసేందుకు ఆరు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు. ఇప్పటికే నకిలీ మద్యం అమ్ముతున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు చెందిన కట్ట సురేంద్ర నాయుడు ని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకోని ఆయన పిటిఎం మండలంలో నిర్వహిస్తున్న ఆంధ్రావైన్స్ షాపును సీజ్ చేశారు. ఈ నైపథ్యంలో ఆదివారం పులికెళ్ళు పొందగల సురేంద్రనాయుడు ఇళ్లు పొలాలలో ములకలచెరువు ఎక్సైజ్ సిఐ హిమబిందు సిబ్బందితో సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో దానిమ్మ తోటలోనకిలీమద్యంబాటళ్లు, బీరు బాటళ్లు బయట పడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ కార్యాలయానికి తరలించారు. ఇదే తరహాలో తంబళ్లపల్లి నియోజకవర్గంలోని 6 మండలాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో



ఎక్సైజ్ పోలీసులు టీములుగా ఏర్పడి,బెల్ట్ షాపులపై దాడులు నిర్వహిస్తున్నారు. సోంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించిన ములకలచెరువు పోలీసులు 76 బాటలను స్వాధీనం చేసుకున్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో నిర్వహిస్తున్న బ్రాందీ షాపులలో నకిలీ మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం ఉండటంతో బ్రాందీ షాపులలో నకిలీ మద్యం కోసం సోదాలు నిర్వహిస్తున్నారు. పెద్ద ఎత్తున జరిగిన నకిలీ మద్యం తయారీ కుంభకోణం వెనుక పెద్దపెద్ద నాయకుల హస్తము ఉందనే అనుమానాలు ఉన్నాయి. నకిలీ మద్యం జరుగుతుండడంతో మద్యం కొనుగోలు దారులు మద్యం కొనేందుకు వెనకాడుతున్నారు. ఇప్పటికే కల్తీ మద్యంపై పెద్ద ఎత్తున దుమారం ఉండడం. మరో పక్క నకిలీ మద్యం అమ్మకాలు జరుగుతుండడంతో మద్యం ప్రియులు ఎక్కడ చూసినా చర్చించుకోవడం జరుగుతోంది. నకిలీ మద్యం తయారీ వెనుక ఉన్న వారిని బయటికి లాగేందుకు ఎక్సైజ్ అధికారులు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు.

# రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న శ్రీరామ రామాంజనేయులు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కోళ్లబైలు -1 పంచాయతీ,స్థానిక వైయస్సార్‌కాలనీనందువెలిసిన రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం శనివారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజ నేయులు జాతరకు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి ఆశీస్సులు,దీవెనలు,ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలు,అష్టైశ్వర్యాలతో జీవించాలని మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ పేరు మీదగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీరామ రామాంజనేయులుకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి, తీర్థప్రసా దాలు అందజేసి ఆలయ సంప్రదాయాలతో సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు విజయ భాస్కర్,శంకర్,రెడ్డిఅంజన కుమార్,కొండా నగేష్,జీవీ రమణ,లక్ష్మీపతి,జీవీ నాయుడు,లోకనాథ్,వీరాంజనేయులు,ఫక్రుద్దీన్,రెడ్డి శేఖర్,నక్క బాలాజీ, రాజేష్, సాయి,సుమంత్,సిద్ధి,సోను తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మదనపల్లెను సత్వరమే జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

– ప్రతిపోరుడు మలిదశ ఉద్యమాలకు సిద్ధం కావాలి – రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు నాయకుల విజ్ఞప్తి




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మదనపల్లి జిల్లా సాధన సమితి పిలుపు మేరకు మదనపల్లి జిల్లా పరిధిలోని నాలుగు నియోజకవర్గాలలో జరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశాల్లో భాగంగా తంబళ్లపల్లె నియోజకవర్గపు సమావేశం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం బి.కొత్తకోట పట్టణంలోని బెంగళూరు రోడ్డులో గల షాదీ మహల్ నందు సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప,విసీకే పార్టీ రాష్ట్ర నాయకులు కె.వి.రమణ,బిజెపి పార్టీ గిరిజన యువమోర్చా రాష్ట్ర నాయకులు కావడి రవీంద్ర,తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు సోషల్ వర్కర్ కనకంటి చంద్రమోహన్,జనసేన పార్టీ యువ నాయకులు రెడ్డి మోహన,బాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నరసింహులు (సచిన్),కార్యదర్శి సింగన్న, సిపిఐ(ఎం)నాయకులు వెంకటాచలపతి,గిరిజన నాయకులుకాంతారావు,సిపిఐబి.కొత్తకోట మండల కార్యదర్శి జి.రఘునాథ్,మొలకలచెరువు మండల సహాయ కార్యదర్శి ఎస్.నిజాముద్దీన్, మహిళా సంఘం నాయకురాలు అమరావతి, మీసేవ నిర్వాహకులు వి.మంజునాథరావు తదితర నాయకులు హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబులు ఎన్నికల ముందు మదనపల్లి ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మదనపల్లి జిల్లా ఏర్పాటు చేయాలని, లేకపోతే కలిసి వచ్చే నాలుగు నియోజకవర్గాల రాజకీయపార్టీలు, ప్రజా సంఘాలు,కుల సంఘాలను కలుపుకొని మలిదశ ఉద్యమాన్ని ఉధృతం చేస్తా మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం ఇంతవరకు ఒక్కసారి కూడా మదనపల్లె ప్రాంతానికి రాకపోవడంలో ఆంతర్యం ఏమిటన్నది ప్రజానీకం గ్రహించాల న్నారు. డిసెంబర్లోగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే తర్వాత ఒక పక్కన స్థానిక సంస్థల ఎన్నికలు,ఇంకో పక్కన జనగణన తదితర ప్రభుత్వ కార్యక్రమాలు జరుగుతాయని మదనపల్లి జిల్లా సంగతి తెంమరుగయ్యే పొంచి ఉన్న ప్రమాదాన్ని ప్రజలందరూ గమనించాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే నాలుగు నియోజకవర్గాల సమిష్టి నాయ కత్వం రాష్ట్ర రాజధాని అమరావతికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వానికి నియోజకవర్గాల పునర్విభజన కొరకు వేసిన మంత్రి వర్గ ఉప సంఘం కమిటీకి విజ్ఞాపన పత్రాలు సమర్పిం చాలని తీర్మానించారు. అలాగే ఈనెల 26వ తేదీన మదనపల్లిలో జరిగే నాలుగు నియోజకవర్గాల సదస్సుకు తంబళ్లపల్లె నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ప్రజానీకం పాల్గొనాలనిపిలుపునిచ్చారు. ఈసమావేశంలో సిపిఐ సీనియర్‌నాయకుడు ఎస్.బషీర్ ఖాన్, షమీ వుల్లా,బాస్ నాయకులుశివ,శ్రీనివాసులు,వెంకట్,ఏఐటి యుసి కార్మికసంఘాల నాయకులు జి.నారాయణ స్వామి, ఎం.గంగులప్పలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యల్లప్ప తదితరులు హాజరయ్యారు.




# నేటి నుంచి మిట్స్‌లో మెగా ల్యాప్‌టాప్,టెక్నో గాడ్జెట్స్ ఎక్స్‌పో - 2025

– యూనివర్శిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మిట్స్ డీమ్డ్-టు-బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) నందు నేటి నుంచి (సోమవారం) క్యాంపస్‌లో మెగా ల్యాప్‌టాప్ మరియు టెక్నో గాడ్జెట్స్ ఎక్స్‌పో ను ఏర్పాటు చేసినట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మరియు తల్లిదండ్రులను ఈ మెగా ల్యాప్‌టాప్ అండ్ టెక్నో గాడ్జెట్స్ ఎక్స్‌పో స్వాగతించడానికి సంతోషంగా ఉందన్నారు. ఈ గ్రాండ్ ఎగ్జిబిషన్ నందు అత్యాధునిక టెక్నాలజీలతో ప్రముఖ బ్రాండ్‌ల ల్యాప్‌టాప్‌లు,మొబైల్ ఫోన్స్,స్మార్ట్ పరికరాలు ఇందులో ప్రదర్శిస్తారని తెలిపారు. కావలసిన వారు ప్రీ బుకింగ్ అవకాశం ఉంటుందన్నారు. ఈ ఎక్స్‌పో విద్యార్థులు,తల్లిదండ్రులు మరియు అధ్యాపక సభ్యుల పెద్ద సమూహాన్ని ఆకర్షిస్తుందని వెల్లడించారు. అత్యాధునిక సాంకేతికతకు ఆచరణాత్మక బహిర్గతంతో విద్యాభ్యాసాన్ని అనుసంధానించే ఆకర్షణీయమైన వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు. ఈ ఎక్స్పో కు అందరూ ఆహ్వానితులే అని అలాగే ఇతర కళాశాల వారు కూడా ఇందులో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ సదావకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వాసవి చేయూత కార్యక్రమం ద్వారా వయోవృద్ధులకు చేయూత




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం స్థానిక శ్రీ వాసవి కనికాపరమేశ్వరి బాలాలయంలో సాయంత్రం 6 గంటలకు వాసవి చేయూత పథకంద్వారా 11మంది వయోవృద్దులకు 500/- చొప్పున పింఛను ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ గాదంశెట్టి సుమన్ కుమార్ ,డిస్టిక్ ప్రోగ్రాంకోఆర్డినేటర్‌వేమావెంకటకిషోర్‌బాబు,వాసవి క్లబ్ రైల్వేకోడూరు అధ్యక్షులు తిరునామల సత్యనారాయణ , కోశాధికారి టంగుటూరి దశరథ , గర్రె వెంకట నరసయ్య పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# కల్తీ మద్యం తయారీలో నిజాలు నిగ్గుతేల్చాలి

– బి.కొత్తకోట పట్టణ వైకాపా కన్వీనర్ సి.ఆర్.చిన్నికృష్ణ డిమాండ్



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం,ములకచెరువులో లిక్కర్ మాఫీయాలో నిజాలు నిగ్గు తేల్చాలని, నిజమైన దొంగలను అరెస్టు చేసి కోర్టులో,స్టేషనులో అమాయకులను కాకుండా,తెరవెనుక ఉన్నా బడాబాబులను పట్టుకొని అరెస్టు చేసి శిక్షించాలని వైఎస్ఆర్సీపీ బి.కొత్తకోట పట్టణ కన్వీనర్ సి.ఆర్.చిన్నికృష్ణ డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో లిక్కర్ (మద్యం)పై ఎన్నికల ప్రచారాలలో సెటైర్లు వేసిన కూటమి నాయకులైన జనసేన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్,మద్యం ప్రియుల ఆరోగ్యంపై బీజేపీ కేంద్ర నాయకురాలు పురంధేశ్వరి,బాటిల్ పై రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఇప్పుడు అదేకూటమి నాయకుల ప్రభుత్వంలో పేదల ప్రాణాలతో చెలగాటం ఆడినా,ఆడుతున్న అసలైన నేరస్తులను,కొన్ని వేలకోట్ల డబ్బు సంపాదించారు. ఆర్థికంగా రాష్ట్రానికి నష్టం కలిగించారు. మద్యంమాఫీయాలోపాల్గొన్నవారందరినీ శిక్షించాలన్నారు. ఈ లిక్కర్ స్కాంలో తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జ్,ఇతర టిడిపి ప్రముఖుల ప్రమేయం ఉన్నట్లు ఆయన అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన పోలీస్ శాఖ కోరారు.

# అక్రమ మద్యం కేసు మంత్రిపై ఆపాదించడం సరి కాదు



**సంబేపల్లి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో ఇటీవల పట్టుబడిన అక్రమ మద్యం కేసు కు సంబంధించి సోషల్ మీడియా వేదికగామంత్రిపై ఆపాదించడం వైసిపి నాయకులకు సరి కాదని టిడిపి నాయకుడు మడితాటి రవీంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమంతో ఆయనను ఎంతో మంది వివిధ సమస్యలతో అర్జీలు సమర్పిస్తుంటారని ఇందులో ఎవరు మంచివారు ఎవరు చెడ్డవారు ఎవరికి తెలుస్తుందని మంత్రి పక్కన ఫోటో ఉన్న వాళ్ళు తప్పు చేస్తే ఆ తప్పు మంత్రికి ఆపాదించడం మంచి పద్ధతి కాదన్నారు. కొంతమంది వైసిపి నాయకులు మంత్రిని విమర్శించేటప్పుడు వాస్తవాలు తెలుసుకోవాలని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా వైసిపి నాయకులు ప్రజల ఆరోగ్యంతో మానప్రాణాలతో చెలగాటమాడారని రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యం సరఫరా చేసిన ఘనత వారిదేనన్నారు. కల్తీ మద్యం తాగి ఎంతోమంది ప్రజలు కిడ్నీ లివర్ సమస్యలతో డయాలసిస్ బారిన పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అక్రమ మద్యములపై ఉక్కు పాదం మోపుతోందని తెలిపారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో రెండు రోజుల క్రితం ఎక్సైజ్ , పోలీస్ అధికారులు పార్టీలకు అతీతంగా కఠిన చర్యలు తీసుకోవడమే ఇందుకు నిదర్శనం అన్నారు. మంత్రి ప్రజా సమస్యల కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు ప్రజల అవసరాల కోసం తన ప్రాణాన్నే త్యాగం చేసే వ్యక్తి అని కొనియాడారు. కొంతమంది వైసిపి నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతూ మంత్రి పై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ఇటువంటి వారి పైనచట్టపరమైన చర్యలు తీసు కోవాల్సిందిగా రాయచోటి తెలుగుదేశం పార్టీ తరపున పోలీసులకు ఫిర్యాదు చేయడం జరుగు తుందన్నారు. అక్రమ మద్యం కేసు విషయంలోఎవరుఉన్నా కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి పోలీస్ శాఖను ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజారెడ్డి మల్లికార్జున్ నాయుడు బుజ్జి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ ఎన్.సి.సి క్యాడెట్ కే.ఇసాక్ ఎనోశ్ జాతీయస్థాయిలో ప్రతిభ

## – జడ్జింగ్ డిస్టెన్స్ అండ్ ఫీల్డ్ సిగ్నల్స్ పోటీల్లో సిల్వర్ పతకం కైవసం



**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) నందు ఎన్.సి.సి క్యాడెట్ కే.ఇసాక్ ఎనోశ్ జాతీయ స్థాయి జడ్జింగ్ డిస్టెన్స్ అండ్ ఫీల్డ్ సిగ్నల్స్ పోటీలో సిల్వర్ పతకం సాధించారని యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారంఆయనమాట్లాడుతూ న్యూఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా థాల్ సైనిక్ క్యాంప్ (ఏఐటీ.ఎస్.సీ – 2025)లో ప్రతిభ కనపరిచిన ఈ క్యాడెట్ కు ఈ ఘనత లభించిందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల నుంచి 91 మంది క్యాడెట్లతో కూడిన డైరెక్టరేట్ పోటీదారులు అద్భుతమైన ప్రదర్శన చేశారని,అందులో మిట్స్ ఎన్.సి.సి క్యాడెట్ భాగస్వామి అవడం గర్వంగా ఉందన్నారు.వరుసగా 11 క్యాంపులులో పాల్గొని ఈ ఘనత సాధించిన ఈ విద్యార్థిని మరియు తండ్రి కే.జెర్మియా,తల్లి కే.ఎస్తేర్ రాణిని ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.యూనివర్సిటీ ఫౌండర్ అండ్ చాన్సులర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మరియు ప్రో–ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్ నాయుడు,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, ఎన్.సి.సి లెఫ్ట్ నెంట్ డాక్టర్ నవీన్ కుమార్,35 ఆంధ్ర బెటాలియన్ చిత్తూర్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ మోనిష్, ఎన్.వి.అడ్మినిస్టేటివ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ పి. లోకనాథన్ మరియు తిరుపతి గ్రూప్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సత్యేంద్ర దయా తదితరులు ఈ క్యాడెటుకు అభినందనలు తెలియజేశారు.

# శిష్యులను ఉన్నత స్థానంలో చూసినప్పుడే సంతోషం

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులకు సన్మానం

**సంబేపల్లి మేజర్న్యూస్ :** తమ వద్ద విద్య నభ్యసించి ఉన్నత స్థానంలో తమ శిష్యులను చూసినప్పుడు ఉన్న సంతోషం ఎంతో మధురానుభూతినిస్తుందని విశ్రాంత ఉపాధ్యాయులు ఎర్రపు రెడ్డి సుబ్బారెడ్డి వరగం రెడ్డి సుబ్బారెడ్డి తెలిపారు. ఆదివారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వారి వద్ద విద్యను అభ్యసించి డైట్ లెక్చరర్గా పనిచేస్తున్న రెడ్డప్ప రెడ్డి డిప్యూటీ తాసిల్దారు గా పనిచేస్తున్న శ్రీధర్ రెడ్డి లు గురువులకు పాదాభి వందనం చేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ప్రాథమిక విద్యకు పునాది వేశారన్న దృఢ సంకల్పంతోఉపాధ్యాయులస్వగృహాలకు వెళ్లిసన్మానించడంఅభినందనీయం .ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తమ జీవితానికి బీజం వేసి విద్యా ప్రస్థానంలో కీలక పాత్ర పోషించిన గురు వులను సత్కరించడం మాకు దేవుడు కల్పించిన అదృష్టం అన్నారు. గురువులు మాట్లాడు తూ తమ శిష్యులు నేటిసమాజంలోఉన్నతస్థానాలకు చేరు కోవడం, బాధ్యతాయుత మైన పదవుల్లో సేవలందిం చడం చూసిమాకుఎంతోగర్వంగాఉందన్నారుగురు వులు గామమ్మల్నిగుర్తించి,సత్కరించడంమాకు అపూర్వ మైనఆనందాన్ని చ్చిందని భావోద్వేగంగా తెలిపారు.



# కోనమ్మ చెరువు కాలువ మరమ్మతులకు భూమి పూజ

■ 40 ఏళ్ల తర్వాత మోక్షం ■ టీడీపీ ఇంచార్జి చొరవతో అభివృద్ధి పనులు ■ పూజలు చేసి ప్రారంభించిన ముక్కా వికాస్ రెడ్డి



**పుల్లంపేట,మేజర్న్యూస్ :** పుల్లంపేట మండలం కొత్తపేట గ్రామపంచాయతీకి చెందిన కోనమ్మ చెరువు కు నీరు సరిగా రాక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా అందులకు ఆయన చొరవ తీసుకొని వెంటనే పనులు ప్రారంభించాల్సిందిగా ఆదేశించారు.అందులో భాగంగా ఆదివారం యువనేత ముక్కా సాయివికాస్ రెడ్డి చే భూమి పూజ చేయడం జరిగింది. అందులకు కొత్తపేట గ్రామపంచాయతీ ప్రజలందరూ హర్షాన్ని వ్యక్తం చేస్తూ రూపానంద రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు,ఆరే సుధాకర్ నాయుడు, పోలి జగదీశ్వర్ రెడ్డి, చుండు ఈశ్వర నాయుడు, చిన్నంశివయ్య, నేలపాటి రామ చంద్రయ్యానాయుడు,పోలూరు కృష్ణమ నాయుడు, లింగుట్లవెంకటరమణనాయుడుకేశినేని నారాయణ నాయుడు,చవనఅంజి,వెంకట సుబ్బయ్య యాదవ్, భీమిశెట్టి నారాయణ, గడికోట రామకృష్ణ, సంజీవ్ గాంధీ, వెంకటేశ్వరరాజు, సుధాకర్ రాజు,వెంకట రాజు, వెంకట రమణరాజు, రామరాజు, లక్ష్మణ రాజు, ఆకే పాటి సుధాకర్ రెడ్డి, సింగం ఆదినారాయణరెడ్డి, భీము శేఖర్ రెడ్డి,మల్లు రాజారెడ్డి, జీ.కే.సుబ్బారెడ్డి, సింగమల రెడ్డయ్యరెడ్డి, పసుపులేటివెంకటరమణ, కుప్పాల రామకృష్ణయ్య, చెంగయ్య, మల్లికార్జున మరియు ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ఆటో డ్రైవర్ల కళ్ళల్లో ఆనందం నింపిన కూటమి ప్రభుత్వం



**చిట్వేలి మేజర్న్యూస్ :** ఉచిత బస్సుల ప్రయాణంతో ఆటోలు తోలుకుంటూ జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్ల పరిస్థితి గమనించిన కూటమి ప్రభుత్వం ఎట్టకేలకు ఆటో తోలే కుటుంబాలపై భరోసా ఇచ్చారు. ఆ భరోసా సంవత్సరానికి 15 వేల రూపాయల చొప్పున సహాయం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని చిట్వేలి మండలంలోని ఆటో నడిపే డ్రైవర్ల కుటుంబాలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉచిత బస్సు రాగానే ఆటోలకు వాటిలో ప్రయాణించే ప్రయాణికులు తగ్గారని మా సమస్యకు పరిష్కారం ఎలా అని విలవిలలాడిన ఆటో డ్రైవర్లు వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపిందని కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆటో డ్రైవర్లు అంటున్నారు. చెప్పిన మాట నిలబెట్టుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,కు చిట్వేలి మండలంలోని ఆటో డ్రైవర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం కాస్త చొరవ చూపి ఆటోలపై వేస్తున్న రుసుం పట్ల చొరవ చూపి ప్రతినిత్యంఆటోలను ఆపి రుసుం తీసుకుంటున్న వారిపై కాస్త వెసులుబాటు కల్పించి మా జీవన శైలిని అర్థం చేసుకొని కూటమి ప్రభుత్వం మాకు అండగానిలవాలనిమండలంలోనిఆటోడ్రైవర్లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. రోజంతా ఆటో నడిపితే చేతికి వచ్చేది 500 కు మించి రాదని వారు ఆవేదనతెలియజేశారు.ఆటోడ్రైవర్లకు15వేలరూపాయలు అందించి కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుని మమ్ము ఆదుకున్నందుకు మా కుటుంబాలు ప్రభుత్వానికి రుణపడి ఉంటాయని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# దలవాయిపల్లి పాఠశాల ఉపాధ్యాయునికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్

**పుల్లంపేట,మేజర్న్యూస్ :** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవము సందర్భంగా రాజంపేట లయన్స్ క్లబ్ నిర్వహించిన వేడుకలలో పుల్లంపేట మండలందలవాయిపల్లిఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రమణను డివిజన్ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్తో సత్కరించారు. ఈ సందర్భంగాఅవార్డ్ గ్రహీత రమణ మాట్లాడుతూ ఇలాంటి అవార్డ్స్ ఉపాధ్యాయుని స్థాయిని ఒక మెట్టు పెంచడమే గాక భాధ్యతను మరింత పెంచుతాయని,విద్యార్థులకుఒత్తిడిలేని,నాణ్యమైన,విలువలుకలిగిన,విద్యను అంది ంచి ప్రభుత్వపాఠశాలలు బలోపేతం చేయడమేతన ఆకాంక్ష అని తెలియజేశారు.



# ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన రాజంపేట లయన్స్ క్లబ్



**రాజంపేట, మేజర్‌న్యూస్:** అక్టోబర్ 5వ తేదీ ఆదివారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాజంపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో ఒంటి మిట్ట..నందలూరు..రాజంపేట టౌన్.. రాజంపేట రూరల్..పెనగలూరు.. పుల్లంపేట .ఓబుల వారిపల్లి... మొదలగు మండలాల నుండి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి అశేష జనవాహిని మధ్య గాంధీ మెమోరియల్ క్లబ్ కళా మందిర ములో పెద్దఎత్తున సన్మానం చేశారు.. ఈ సన్మానం కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ మాట్లాడుతూ సమాజం లో గురువులు చాలా గొప్పవారని వారి దిశా నిర్దేశం తోనే విద్యార్థుల్నున ము ను సమ పార్జించి దానిని ఈ దేశం కోసం వినియోగించి ఈ దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది ప్రపంచ దేశాల్లో పేరు ప్రఖ్యాతులు సంపాదించి కుంటున్నదనీ అన్నారు.జనసేన అధినేత పార్లమెంట్ కోఆర్డినేటర్ లయన్ అతిగారి కృష్ణ మాట్లాడుతూ గురువులు నిరక్షరా సులను అక్షరాస్యులుగాను.దుర్మార్గులను సన్మార్గులుగాను .అజ్ఞానులను జ్ఞానులు గాను మార్చ కల్గే శక్తి కలిగి ఉంటా రని అన్నారు. అటువంటి ఉపాధ్యా యులను తన సహకారంతోలయన్స్‌క్లబ్ ద్వారా సన్మానించు కోవడం అనేది తనకు ఒక లయన్‌గా కల్గిన అదృష్టమని .భవిష్యత్తులో మరిన్ని సేవలు చేస్తానని అన్నారు.ఈకార్యక్రమంలోసంగరాజు రామచంద్ర రాజు.పెనీగలపాటిచంద్ర, డాక్టర్ సుధాకర్ ,డాక్టర్ పారాసుబ్బానాయుడు,ఆకీపాటిమురళీ మోహన్‌రెడ్డి,సింగంశెట్టికృష్ణకుమార్ ,కంబయగారి లక్ష్మీ నరసింహ,వెంకట సుబ్బయ్య లు, లయన్స్ క్లబ్ సభ్యులు అయిన డాక్టర్ బాలరాజు , డాక్టర్ నవీన్ ,గీతాంజలి వెంకట రమణ ,సయ్యద్ నాసరుద్దీన్ ,కొండూరు విజయ్ కుమార్ రాజు ,గుల్జార్‌భాష, రిటైర్డ్ తహశీల్దార్ రమణ ,సంగరాజు నరసింహ రాజు ,రెవెన్యూ ఇన్స్పెక్టర్‌కుమార్‌లతో పాటు బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు , కందుల వెంకట రమణ , రామా ంజ నేయులు ,తలిశెట్టి రమేష్, మేకా నరసింహులుతో పాటు వందల మంది తెలుగుదేశం బీజేపీ జనసేన నాయ కులు పాల్గొని సభను విజయ వంతం చేశారు.. తర్వాత ఉత్తమ ఉపాధ్యా యులను ఒక్కొక్కరిని విడి విడిగాగొప్పగా (మెమెంటోశాలువాపూలదండ.. లయన్స్ సర్టిఫికెట్ )సన్మానించితర్వాత అందరినీ కలిపి సన్మానించడం జరిగింది. వచ్చిన అతిథులు అందరికీ అల్పాహారం ఇవ్వడంజరిగింది...మొత్తంమీద కన్నుల పండువగా జరిగిన ఈ ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నభూతో నభవిష్యత్ రీతిలో జరిగింది.

# నకిలీ మద్యం తయారీలో ఎంతటి వారినైనా ప్రభుత్వం వదిలిపెట్టదు..



– పోతుల సాయినాథ్

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :**
ములకలచెరువు మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం తంబళ్లపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పోతుల సాయినాథ్ పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో నకిలీ మద్యం తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న నిందితులను కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గతవైకాపాప్రభుత్వం కల్తీ మద్యం అమ్మకాలు జరిపిప్రజలప్రాణాలతో చెలగాట మాడిందన్నారు. అదే తరహాలో కొంతమంది మద్యం వ్యాపారంలో డబ్బులు సంపాదించేందుకు అక్రమ మార్గాన్ని ఎన్నుకొని నకిలీ మద్యం తయారు చేసి మద్యం షాపులు బెల్టు షాపుల ద్వారా ప్రజలకు అమ్మకాలు జరపడం దారుణమన్నారు. ప్రభుత్వం నాణ్యమైన మద్యంనుసరఫరాచేస్తుంటే మరోపక్క కొంతమంది స్వార్థపరులు నకిలీ మద్యం తయారు చేసి అమ్మకాలు జరుపుతున్నట్లు తెలిపారు. ముల కలచెరువు నడిబొడ్డులో ఇలాంటి నకిలీమద్యం తయారు చేసి విక్రయాలు నిర్వహి ంచిన వారిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే జరిగిన విషయాలను పార్టీ అధినాయకులకు సమాచారంఇవ్వడంజరిగిందన్నారు. నకిలీ మద్యం తయారుచేసిఅమ్మకాలునిర్వహిస్తున్న ఎంతటి వారినైనాప్రభుత్వంవదిలిపెట్టదన్నారు. ఈ సమావేశం లోజనసేనపార్టీనాయకులుసురేంద్ర, సుబ్రహ్మణ్యం, సుదర్శన్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విస్డం పాఠశాల విద్యార్థులు కరాటే పోటీలో ప్రతిభ




**నందలూరు మేజర్‌న్యూస్:** వరల్డ్ కరాటే మాస్టర్ అసోసియేషన్, చెన్నై వారి ఆహ్వానం మేరకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కార్యక్రమంలో నందలూరు మండలంలోని విస్డం స్కూల్ కరాటే విద్యార్థులు పాల్గొనడం జరిగింది . చెన్నైలోని ఎస్. ఐవిఈటీ కళాశాల, సెంబాకం నందు జరిగి నది, ఈ కార్యక్రమం నాకు దేశం నలుమూలల నుంచి 1500 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. విస్డం స్కూల్ నుండి వి. మనోజ్ఞ సాయి, బి. నివేదిత, ఎస్. మోక్షిత్,వి. నిర్వాన్ నందన్, ఎస్. సమీనా, ఎస్. తసీఫా, ఎస్. సాదిక్, ఎస్. మౌలా, నిత్యశ్రీ మరియు గోపీచంద్ పాల్గొన్నారు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ తరుపున రిషి నాథ్ అడ్జుడికేటర్ ముందు కరాటే విద్యను ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమం ముగిసిన తర్వాత రిషి నాథ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు నందు ఈవెంట్ ని నమోదు చేసి వరల్డ్ కరాటే మాస్టర్ అసోసియేషన్ వారికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ ని అందజేయడంజరిగిందిపాల్గొన్న విద్యార్థులకు పథకాలు, సర్టిఫికెట్స్ ని అందజేశారు. మండలంలోని కరాటే మాస్టర్ సుధాకర్ ఈ కార్యక్రమానికి విద్యార్థిని తీసుకొని వెళ్లడం జరిగింది వారి అద్భుత ప్రదర్శన ద్వారా వారు ఈ అచీవ్మెంట్ ని సాధించడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. విస్డం స్కూల్ కరస్పాండెంట్ వలిమి రాధ పిల్లల్ని అభినందించి హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# యువత అన్నిరకాల క్రీడలలో అద్భుతంగా రాణించాలి

– పసుపులేటి చలపతి,పసుపులేటి శశి కుమార్ ఆకాంక్ష



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** యువత క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరచాలని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆయన తనయుడు పసుపులేటి శశికుమార్ ఆకాంక్షించారు.దుర్గాదేవి ఉత్సవాలను పురస్కరించుకొని చిప్పిలి నందు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పొన్నీటిపాళ్యం పంచాయితీ,చిప్పిలి నందు దుర్గాదేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ నందు నాలుగు జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్ వినాయక నగర్ జట్టు మరియు చిప్పిలి జట్టు తలపడగా వినాయక నగర్‌జట్టువిజయంసాధించింది.గెలుపొందిన జట్టుకు మరియు రన్నర్స్ టీంకు ట్రోఫీ,పతకాలను కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆయన కుమారుడు శశి కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ క్రీడలలో క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు.దుర్గాదేవి ఉత్సవనిర్వాహకులుక్రికెట్‌టోర్నీనిర్వహించడంఅభినందనీయమన్నారు. యువ తచెడువ్యసనాలకుదూరంగాఉండిక్రీడలలోరాణించటంతోపాటు సేవాకార్యక్ర మాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీవైఎస్ వ్యవస్థాపకులుపునీత్ కుమార్,దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ వ్యాధికి గురైన నాగచైతన్యకు మానవత్వం చాటుకున్న గల్ఫ్ సేన జనసేన

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లి మండల పరిధిలో బాగంపల్లి గ్రామపంచాయతీ లోని దీన్నేమీద బలిజపల్లి కి చెందిన బొనంశెట్టి నాగరాజ కుమారుడు మరియు తాత రెడ్డిచెర్ల (హొటల్) సుబ్బన్న అమ్మమ్మ సుబ్బలక్ష్మ మనవడు నాగ చైతన్య కు క్యాన్సర్ వ్యాధి తో అనారోగ్యం కారణంగా వేలూరు సీమ్స్ ఆసుపత్రిలో క్యాన్సర్ చికిత్స పొందుతున్న క్రమంలో లక్షలాది రూపాయలు భారీ ఎత్తున అధిక ఖర్చులు అవుతున్నందున ఈ విశాయనికై వైద్య పరీక్షలు మరియు చికిత్స కోసం తమ వంతు సహకారం అందించాలని మానవత్వ దృక్పథంతో గల్ఫ్ సేన జనసేన వారి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కాంచన శ్రీకాంత్, బాణవతి రామచంద్ర నాయక్, పగడాల అంజన్ కుమార్, ఆకుల రాజేష్, పిరడా సూర్యనారాయణ,జగిలి ఓబులేసు అందరూ కలిసి రెడ్డిచెర్ల ఆంజనేయులు,జగిలి ఆంజనేయులు, చెన్నంశెట్టి రాంబాబు ల సమక్షంలో 71,250.00 రూపాయలు నాగచైతన్య తండ్రి బొనంశెట్టి నాగరాజ తాత రెడ్డిచెర్ల సుబ్బన్న (హొటల్) అమ్మమ్మ సుబ్బలక్ష్మ గార్ల చేతికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోరాజంపేట అసెంబ్లీ మరియు పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులురామశ్రీనివాస్,స్థానిక జనసేన శ్రేణులు జగిలి ఓబులేసు, ఒంటేరు రాజగోపాల్, షేక్ మున్నా, నాగ నితిన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న టిడిపి నేత సుకుమార్ బాబు దంపతులు

- కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** విజయదశమిని పురస్కరించుకొని కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు తన సతీమణి సులోచనతో కలిసి దర్శించుకున్నారు.ఇందులో భాగంగా కూటమి పాలనలో రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించాలని, సుభిక్షంగా మారాలని ఆయన శ్రీవారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆదివారం సుకుమార్ బాబు మాట్లాడుతూ శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.గతంలో విజిలెన్స్ డీఎస్పీగా తిరుమలలో విధులు నిర్వహించి దేవదేవునికి సేవచేయడం తన పూర్వజన్మ సుకృతమన్నారు.ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తోందన్నారు.సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ కావడంతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోందని కొనియాడారు.సీఎం చంద్రబాబు సారథ్యంలో భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# వివాహ రిసెప్షన్‌లో ముక్కా సాయి వికాస్ రెడ్డి



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం, అయ్యవారి పల్లె గొంటు వెంకటసుబ్బయ్య, వెంకటలక్ష్మి కుమార్తె నితీష కుమారి హరి బాబు ల వివాహా రిసెప్షన్ తిరుపతి రోడ్డు, మ్యాంగో యార్డ్ వద్ద ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థాన కళ్యాణ మండపము నందు జరిగిన వేడుకకు ముఖ్యఅతిథులుగాహాజరైనరైల్వేకోడూరునియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్, కడపఅర్బన్‌డెవలప్మెంట్అథారిటీచైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కాసాయి వికాస్ రెడ్డి వధూవరులను ఆశీర్వదిం చారు.ఈ కార్యక్రమంలో కూటమినేతలుతోపాటువెంబడిరాధాకృష్ణకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** ఆదివారం రైల్వే కోడూరు పట్టణంలో గంగమ్మ తల్లి భవన్ నందు లక్ష్మీగారిపల్లి వైయస్సార్ సిపి నాయ కులు పత్తి నరసింహులు కుమారుడు పత్తి హరీష్, హరిప్రియల వివా హానిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి ,మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, అంబటి మురళి, మల్లు రెడ్డయ్య, పత్తి పెంచలయ్య, రత్తయ్య కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.



# భూ వివాదం వ్యక్తులపై కత్తులతో దాడి





**రాజంపేట క్రైమ్ ,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం లేబకవారిపల్లి లో ఆదివారం భూ వివాదం లో ఒకే కుటుంబంలోని ముగ్గురు వ్యక్తులపై కత్తులతో దాడి చేశారు. ఈ దాడిలోనాగినేనివెంకటసుబ్బయ్య కు తీవ్ర గాయాల పాలు అయ్యారు. వివరాలలోకి వెళ్తే గొంది రామ చంద్రయ్యా,నాగినేని వెంకటసుబ్బయ్య కు ముందు నుంచి సమాధి స్థల విషయంలో తగాదాలు



ఉన్నాయి. ఆదివారం ఉదయం మేకవారి పల్లికి చెందిన రమణ ట్రాక్టర్ యజమానితో నాగినేని వెంకటసుబ్బయ్య (63), నాగినేని సుబ్రహ్మణ్యం (48)నాగినేని చిన్నమ్మి (44) లేబాకవారిపల్లి లో గల స్థలంలో ట్రాక్టర్ తో చదును చేపించి, మధ్యాహ్నం భోజన విరామంలో ట్రాక్టర్ యజమాని ట్రాక్టర్‌తోసహా రామక్కపల్లిలో గల తన బంధువుల ఇంట్లో భోంచేసి వెంకటసుబ్బయ్య అతని తమ్ముడు సుబ్రమణ్యం వద్ద ఇంటి తాళం తీసుకొని వెళుతుండగా మార్గం మధ్యలో భూమి చదును చేశారని తెలుసుకున్న చంద్రశేఖర్ బంధువులతో కలిసి మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో కాటంరవి,సన్నపనేనిసుధీర్లు నాగినేని వెంకట సుబ్బయ్య,నాగినేనిసుబ్రమణ్యం,నాగినేని చిన్నమ్మిల మీద కత్తులతో దాడి చేయడంతో వారు తీవ్ర గాయాలు పాలయ్యారు.బాల,వీరయ్యకు, రామ చంద్ర చంద్ర శేఖర్,యతీష్ లు కట్టలతో వారిపై దాడి చేశారు. తీవ్ర గాయాలవటంతో గాయపడిన వారిని హుటాహుటిన 108లో రాజంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిస్తానంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రిఫర్ చేయడం జరిగింది. పుల్లంపేట పోలీసులు కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# నూతన వధూవరలను ఆశీర్వదించిన వైఎస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి





**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని గంగమ్మతల్లి భవన్ నందు యానాదిపల్లి కి చెందిన విజయలక్ష్మి ఓబిలి సునీల్ కుమార్ ల వివాహ వేడుకలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వాజారెడ్డి. ఈ కార్యక్రమంలో గడికోట బాబునాయుడు,రామకృష్ణ, హరికృష్ణ రెడ్డి, ఓబుల్ రెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, గని, రెడ్డయ్య రెడ్డి,రవి ,శివాజీ , మహేష్,మనీ షఫీ,తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా నిత్యవసర సరుకుల పంపిణీ చేసిన దాతలు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు స్థానిక ఇమాన్ సాబ్ వీధిలో నివాసముంటున్న అంజనమ్మ నిరుపేద మహిళలకు జన్మదినం జరుపుకుంటున్న నెట్టూరు నాగశేషు ప్రీతిల కుమార్తె జాశ్విత జన్మదినం సందర్భంగా నిరుపేదైన మహిళ అంజనమ్మకు బోలా శంకర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది. భోలాశంకర్ సేవా సమితి అధ్యక్షులు మండల నాగేంద్ర మాట్లాడుతూ రైల్వే కోడూరు మండలంలో ఎవరు ఏ సమస్యలు తెలిపిన మా దృష్టికి తీసుకువచ్చిన తక్షణం ఆ సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తానని అంతేకాకుండా ఎవరికైనా పుట్టినరోజుగాని పెళ్లిరో గాని శుభకార్యక్రమాల కైనా మీ సహాయ సహకారాలు అందించాలి అనుకుంటే పేదలకు మా బోలా శంకర్ సేవా సమితికి తెలియజేస్తే వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలపడం జరిగినది. ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న జాస్వితకు బోలాశంకర్ సేవా



సమితి సభ్యులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. అంతేకాకుండా పాపకు నిండునూరేళ్లుఅష్టైశ్వర్యాలుఆదేవుడు ప్రసాదించాలనికమిటీసభ్యులు కోరారు. ఈ కార్యక్ర మంలో బోలా శంకర్ సేవా సమితి సభ్యులు ,చెన్నం శెట్టి రమేష్ సభ్యులు , బైసాని కిరణ్ కుమార్,ఉత్తరాది శివకుమార్,ఆంజనేయులు,పిన్నపోలు చంద్రశేఖర్, రత్తయ్య,పూలశెట్టిరాజేశ్వరి,నాగరాజా, మహంకాళి సుబ్రహ్మణ్యం, పెనుగొండ సుబ్బరాయుడు, మందల ప్రశాంత్ మొదలగువారు పాల్గొన్నారు.

# ఆర్నెళ్లలో మదనపల్లె జిల్లా అన్నారు హామీ ఏమైంది?

### రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లను ప్రశ్నించిన జిల్లా సాధన సమితి కన్వీనర్ పిటీఎం శివప్రసాద్ - 26న చలో మదనపల్లెకు తరలిరావాలని పిలుపు




**పీలేరు, మేజర్ న్యూస్ :** తమ ప్రభుత్వం అధికారంలోకి వొచ్చిన మొదటి ఆరునెలల్లోనే, మదనపల్లె జిల్లా ఏర్పాటు చేసి, ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, అతని తనయుడు మంత్రి లోకేష్ అధికారంలోకి వచ్చి పదహారు నెలలు కావస్తున్నా మదనపల్లె జిల్లా ఎందుకు ప్రకటించలేదని, ఇచ్చిన హామీ ఏమైందని మదనపల్లె జిల్లా సాధన సమితి కన్వీనర్ పీటీయం శివప్రసాద్ ప్రశ్నించారు. ఆదివారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణమండపం నందు మదనపల్లె జిల్లా ఉద్యమ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) రాష్ట్ర కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి మదనపల్లె జిల్లా సాధన సమితి కన్వీనర్ పీటీయం శివప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరైనారు. సమావేశంలో పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ మదనపల్లె జిల్లా సాధన కోసం చేపట్టిన తొలివిడత ఉద్యమం 633 రోజుల పాటు కొనసాగిందని, ఈ ఉద్యమంలో పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి తోపాటు అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు ఎంతో మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములయ్యారని, వారందరికీ అభినం దనలు తెలియజేస్తూ, మలిదశ ఉద్యమంలోకి సాధరంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. తొలి విడతలో జరిగిన మదనపల్లె జిల్లా ఉద్యమం, రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపిందని, దీంతో అప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు, అతని తనయుడు నారా లోకేష్ లు సానుకూలంగా స్పందించారని చెప్పారు. మదనపల్లెలో జరిగిన మినీ మహానాడులోనూ, బెంగళూరు బస్టాండ్ వద్ద జరిగిన ఎన్నికల బహిరంగ సభలోనూ చంద్రబాబు మాట్లాడుతూ, వైకాపా ప్రభుత్వం మదనపల్లెను జిల్లా చెయ్యకుండా అన్యాయం చేసిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మదనపల్లె జిల్లా ఏర్పాటు చేసి, ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తామని హామీ ఇచ్చారని, ఆయన తనయుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా పీలేరు, మదనపల్లెల్లో జరిగిన సభల్లో మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఆర్నెళ్లలోనే మదనపల్లె జిల్లా ఏర్పాటు చేస్తామని, మదనపల్లె, తం బళ్లపల్లి, పీలేరు, పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గాలతో జిల్లా ఏర్పాటు చేస్తామని, పవిత్ర భూమి మదనపల్లె "జిల్లా కేంద్రం"గా ఉంటుందని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారం చేపట్టి పదహారు నెలలు కావస్తున్నా మదనపల్లె జిల్లా ఏర్పాటుపై చంద్రబాబు, లోకేష్ లు ఏమాత్రం స్పందించలేదని, సబ్ కమిటీ కూడా స్పష్టత ఇవ్వలేదని, దీంతో ఇక్కడి ప్రజల్లో ఆందోళన ఎక్కువైందని, అందుకే ఈ విషయంలో ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు మలిదశ ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. తొలి విడత ఉద్యమానికి రెట్టింపు ఉత్సాహంతో ప్రజలు మలిదశ ఉద్యమంలో పాల్గొని ఉదృతం చేయాలని విజ్ఞప్తిచేశారు. పేస్ బుక్, యూట్యూబ్, ట్విట్టర్, వాట్సాప్, ఎక్స్, టెలిగ్రామ్, షార్ట్ ఫిలిమ్స్ ద్వారా మదన పల్లె జిల్లా ఆకాంక్షలు ప్రభుత్వానికి తెలియజేయాలని నెటిజెన్లకు పిలుపునిచ్చారు. రాబోయే రెండు నెలల్లోనే మదనపల్లె జిల్లా ఏర్పాటు కావాల్సివుందని, లేకుంటే ఆతర్వాత స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విలువ డుతుందని, ఎన్నికలు పూర్తవ్వగానే జనగనన మొదలౌ తుందని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని, ఆసమయంలో జిల్లా ఏర్పాటు సాధ్యం కాదని చెప్పారు. కావున రాబోయే రెండు నెలల్లోనే మదనపల్లె జిల్లా సాధించుకోడానికి, ఉద్యమాన్ని ఉదృతం చేయాల్సి వుందని, ప్రజలందరూ స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. మలిదశ ఉద్యమంలో భాగంగా, ఈరోజు వీసీకే పార్టీ - భారతీయ అంబేడ్కర్ సేన ఆధ్వర్యంలో పీలేరు లోను, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోమదనపల్లెలోను,సిపిఐఆధ్వర్యంలో బి.కోత్త కోటలోను, బహుజన సేన ఆధ్వర్యంలో పుంగనూరులోను జరిగినరౌండ్‌టేబుల్‌సమావేశాలువిజయవంతం అయ్యా యని చెప్పారు. ఈనెల 26వ తేదీ చలో మదనపల్లె పేరుతో భారీ బహిరంగ నిర్వహిస్తున్నామని, ఈసభకు గ్రామ స్థాయి నుండి జనసమీకరణ చేసి, విజయవంతం చేయా లని వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు, రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సి. చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ షరీఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ ,సిపిఐ నియోజవర్గ కార్యదర్శి టి .యల్ వెంకటేష్, మహాజన సోషలిస్టు పార్టీ నాయకుడు ఎన్. సుధాకర్ బాబు, మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,తుమ్మల ధరణికుమార్, ఏపీ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ ముల్లంగి చంద్రయ్య, గిరిజన యానాద సేవా సంఘం జిల్లా అధ్యక్షులుకిల్లావిజయ్‌కుమార్ ఎస్సీ,ఎస్టీ, ఉద్యోగ నాయ కుడు లక్ష్మీనారాయణ, వై.ఎస్. ఆర్.సి.పి విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మాల తోటి నరేష్, డి బి ఎస్ విద్యార్థి నాయకులు భాను ప్రకాష్ ,బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముత్యాల మోహన్, దళిత సీనియర్ నాయ కులు గట్టప్ప, వెంకటస్వామి,ఏపీఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాసులు, గురునాథతదితరులు, భారతీయఅంబేద్కర్ సేననాయ కులుఎర్రబల్లిమల్లికార్జున, గుండ్లూరు రవీంద్ర, వంగిమల్ల గురునాథ, పల్లె పోగు హరినాధ, ముల్లంగి గురవయ్య, రెడ్డప్ప, నరసింహులు పాల్గొన్నారు.




# అక్రమ కల్తీమద్యం తయారీని టిడిపిపి తీవ్రంగా పరిగణిస్తోంది

### - ఇందులో వైసీపీ నుండి వలస వచ్చిన నాయకుల ప్రమేయం - అధికారం పోయిన వారికి అవినీతి వాసనలు పోలేదు - రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపణలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :**

తంబళ్లపల్లి నియోజ కవర్గం,మొలకలచెరువు కల్తీ మద్యం వ్యాపారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిందని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ పేర్కొన్నారు.ఆదివారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అక్రమ కల్తీ మద్యం తయారీని తీవ్రంగా పరిగణి స్తోందన్నారు.గత వైసీపీ పాలనలోనే అధికంగా కల్తీ మద్యం కేసులు నమోదు కావ డంతోపాటు,కల్తీ మద్యం తాగి చనిపోయిన సంఘటనలు వెలుగు చుసిన విష యాలను గుర్తుచేశారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో కల్తీ మద్యం తయారీలో పార్టీ ఇంచార్జి ప్రమేయం లేదని



తెలిపారు.ఇప్పటికే అక్రమ మద్యం తయారీ కేసులో నిందింతులను అరెస్ట్ చేయడం జరిగి ందన్నారు.మిగిలిన వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తారన్నారు. వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన వారే పార్టీ మారిన పద్ధతులు మార్చుకోవడం లేదని, అలాంటివారే ఇలాంటి అక్ర మాలకు తెరతీసి,పార్టీకి చెడ్డపేరు తీసుకువస్తు న్నారని ఆరోపించారు.గతంలో జరిగిన అక్రమ మద్యం కేసులో అన్నిదార్లు మాజీ ముఖ్య మంత్రి వైపే చూపుతు న్నాయని విమర్శించారు.అయితే ములకల చెరువు కల్తీ మద్యం కేసులో టిడిపి వర్గీయలు ఉన్నారనే వైసిపి అను కూల మీడియా కథనాలను ఆయన ఖండించారు. తంబళ్ల పల్లి ఇంచార్జి పిఏ రాజేష్ రెడ్డి పిటియం మండలం వైసీపీ ఎంపిటిసి చెన్నకేశవ రెడ్డి కుమారుడన్నారు.ఎక్కడైనా తప్పుజరిగితే నైతిక బాధ్యతగా క్రమశిక్షణ చర్యలు తీసుకునే పార్టీ టిడిపి అన్నారు.తెలు గుదేశం పార్టీ అధికా రంలో ఉంది కాబట్టే ఇలాంటి నేరాలను వెలుగులోకి తీసుకురావడం జరిగిందని,ఎట్టి పరిస్థితుల్లోను అక్రమ మద్యం తయారీదారులను వదిలి పెట్టమనిస్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాచవేటివారి పల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున, టీఎన్ఎస్ఎఫ్ గండి కోటగణేష్‌బాబు,నాదెండ్లజగదీష్,రామచంద్ర నాయు డు,రామాంజులు,వటట్టికొండరెడ్డెప్ప, వేణుగోపాల్, విద్యా సాగర్,కంచపు రెడ్డెప్ప టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల ఆయాలు,వాచ్ మెన్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

### - పెండింగులో ఉన్న 5 నెలల వేతనాలు చెల్లించాలి - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల ఆయాలకు,వాచ్ మెన్లకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని,పెండింగులో ఉన్న 5 నెలల వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.ఆదివారం బి.కొత్తకోటలో పాఠశాలల ఆయాలు,వాచ్ మెన్ల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అతిథిగా హాజరైన సాంబశివ మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలు,వాచ్మెన్లకు కేవలం రూ.6 వేలుమాత్రమేవేతనంఇస్తూ,రోజంతా పనిచేయించుకోవడం తీవ్రమైన అన్యాయ మన్నారు.రోజంతాపాఠశాల పరిశుభ్రత,పిల్లల సంరక్షణ,భద్రత కోసం కష్ట పడుతున్న ఈ కార్మికులు ప్రభుత్వ సేవలో భాగమైనవారే,కానీ వారికి కనీస వేతనాలు,పీఎఫ్,ఈయస్ఐ వంటి హక్కులు ఇవ్వకుండా దోపిడీ కొనసాగి స్తు న్నారనిఆరోపించారు.కొన్నిపాఠశాలల్లోపిల్లలసంఖ్య ఎక్కువగా ఉందని, అలాం టి పాఠశాలలో అదనపు ఆయాలను నియమించాలని కోరారు.అతి తక్కువ వేతనంతోపనిచేస్తున్నవారిపైరాజకీయవేధింపులు మానుకోవాలని కోరా రు. ప్రతినెలా మొదటి వారంలోనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వాచ్ మెన్‌లేనిపాఠశాలల్లోవాచ్‌మెన్లను నియమించాలని కోరారు. కూటమి ప్రభుత్వం చిరుద్యోగులసమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లాఉపప్రధానకార్యదర్శిసలీంబాషా,జిల్లాఉపాధ్యక్షుడునర్సిం హులు, ఏఐటీ యూసీతంబళ్లపల్లినియోజకవర్గఅధ్యక్షుడువేణుగోపాల్‌రెడ్డి,ఆయాల సంఘం జిల్లాకార్యదర్శియశోదమ్మ,ఏఐటీయూసీనాయకులు బాలకృష్ణ, గఫూర్ ఆయాలు లక్ష్మీదేవి,వెంకటలక్ష్మి,నరసమ్మవాచ్‌మెన్లగంగప్ప,రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు



# సారూ...పోతుంది నీరు



చిట్వేలి, మేజర్ న్యూస్ : సుమారు పది కుటుంబాలకు రోజు సరిపడ నీరు వృధాగా పోతుంది నీరు నువ్వు ఓడించి పట్టాలని 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం భవనాలపై వర్షం వచ్చినప్పుడు నీరు దాకా పోకూడదని భూమిలోకి ఇంకిపోయేలా ఏర్పాటుచేసిన ఇంకుడు గుంతలు ముళ్లపొదలకు చెత్తాచెదారానికి నిలయంగా మారింది. చిట్వేలి మండలంలోని మండల పరిషత్ కార్యాలయం వెనకకు వెళ్లి చూస్తే ఆ అధికారుల పనితీరు కనబడుతుంది. ఇంటినే చెక్క పెట్టుకో లేకపోతే మండలాన్ని అభివృద్ధి వైపు ఎలా నడుపుతారని అక్కడ చూసిన ప్రజలు నోటి మీద వేలు వేసుకుంటున్నారు. ప్రధాన కార్యాలయాల వద్ద స్వచ్ఛ ఆంధ్ర పదానికి ఫోటోలకు ఫోజులు ఇచ్చే అధికారులు తప్ప పాటించేవారు కరువయ్యారు. మండల పరిషత్ కార్యాలయం వెనుకల పాత కచేరి గోడ అనే పిలువబడే ఆ గోడ కూలేందుకు సిద్ధంగా వృధాగా నీరు పోతున్న అటువైపు పొంగి చూసిన దాఖలాలు కనపడడం లేదు. చుట్టూ చెత్తాచెదారం ముళ్ళపదలు మధ్యలో పరిపాలన కార్యాలయం ఉన్నది అన్న విషయం మరిచినట్లున్నారు అధికారులు అక్కడ పరిస్థితి చూస్తే ఇలాగే ఉంది ఎన్నో రోజుల నుంచి అంత నీరు అవతల వీధిలోకి గోడ మొత్తం నాని అవతలికి వెళుతున్న ఆ నీరు కుటుంబాలకు వినియోగించుకుంటే సుమారు 10 కుటుంబాలకు ప్రతిరోజు ఉపయోగ పడుతుంది అంత నీరు వృధాగా ఎందుకు పోతుంది అన్న ప్రశ్నకు సమాధానం చెప్పిన అధికారులు అక్కడ లేరు. ఉన్నత స్థాయి అధికారులు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నెలలో మూడో వారం చేపడుతున్న మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం అది వర్తించినట్లు కనపడటం లేదని ప్రజలు అంటున్నారు. అప్పట్లో ఇంకుడు గుంత వెనుక వైపు ఏర్పాటుచేసిన అది

## 80 లక్షలు అభివృద్ధి నిధులు పక్కదారి మళ్ళినట్టేనా!

విషపురుగులకు నివాసాలుగా మారాయని విమర్శలు గొప్పుమంటున్నాయి. ఇకనైనా ప్రధాన కార్యాలయాల వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాల ద్వారానైనా కార్యాలయాల పరిసరాలను శుభ్రపరచుకుంటే ఆయా పరిపాలన చేస్తున్నఆయాశాఖల అధికారులకు మంచిదన్న విషయాలు తెలియజేసేది ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నత స్థాయి అధికారులు వస్తున్నారంటే హడావుడి చేస్తారే తప్ప వారు చేసేది ఏమీ లేదన్న మాట నిజం అన్నది ఆ మండల పరిషత్ కార్యాలయం చుట్టూ చూస్తే అర్థమవుతుంది. మండల పరిషత్ నిధులు గతంలో 80 లక్షల రూపాయలు ఎలా వెళ్లాయి అన్న దానికి ఇప్పటికీ సమాధానం లేదు కానీ ఇటువంటి చిన్న చిన్న పనులకు కూడా నోచుకోని మండల పరిషత్ అధికారులు మండలాన్ని అభివృద్ధి వైపు ఎలా తీసుకువెళ్తారు అన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. మండలపరిషత్ కార్యాలయం నిధులు మండల అభివృద్ధికి వినియోగించాల్సినవాటినిఏమి చేశారు ఎవరికీ తెలియదు లెక్కలు మాత్రం పక్కాగా చూపుతు న్నారన్న విమర్శలు గొప్పుమంటున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పాత నిధులు ఎలా దారి మల్లయ్య అన్న విషయం కూడా ఆరా తీసేవారు లేకపోయారని కొందరు సర్పంచులు ఒకరికొకరు చెప్పుకుంటున్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన పూర్తిస్థాయి అధికార యంత్రాంగం ఆ కార్యాలయంలో ఏం చేస్తున్నారు. ఎవరికీ తెలియడం లేదని ప్రజలు అంటున్నారు. ఇకనైనా ఇటువంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి మండలాన్ని అభివృద్ధి వైపు తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తారా చేయరా వేచి చూద్దాం.



# అన్నదాతలను నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం



రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదని,దళారుల దోపిడీ యదేచ్చగా సాగుతోందన్నారు.దీనిపై మార్కెట్ కమిటీ కార్యదర్శి,జిల్లా కలెక్టర్,ఉన్నతాధికారులు,ప్రేక్షక పాత్రకే పరిమితం కావడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.ఒక క్రేట్ టొమోటోలను రైతు పండించాలంటే 900 రూపాయలు ఖర్చవుతుంటే 300 మాత్రమే రైతుకు దక్కుతోందన్నారు.దీనికి తోడు జాక్పాట్,కమిషన్,ట్రాన్స్పోర్ట్,క్రేట్స్ బాడుగ,బిల్లుల్లో కోత పెట్టడం వలన రైతుకు తీవ్రం అన్యాయం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లా లోనే రైతులకు అన్యాయం జరుగుతుంటే చర్యలు లేవన్నారు. ముఖ్యంగా టమోటాలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా ధరల స్టిరీకరణ నిధిని పెట్టి ఆదుకోవాలని కోరారు.వ్యవసాయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి రైతులకు ఇన్పుట్ సబ్సిడీని ఇవ్వడమే కాకుండా సబ్సిడీ ధరలతో ఎరువులు అందజేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వంలో రైతులకు ఏమి చేయకపోయినా, మాటలు కోటలు దాటుతున్నాయని విమర్శించారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి రైతుకు మేలు చేసే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. టమాటా రాజధానిలో వెంటనే శీతల గిడ్డంగులు నిర్మాణం చేయడం, ఫల్ప్ యూనిట్లను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరలు అందించాలన్నారు.అన్నమయ్య జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ దుగ్గనపల్లె సురేందర్ రెడ్డి మాట్లాడుతూ వరి రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతుంటే యూరియా వినియోగంతో క్యాన్సర్ వస్తుందని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదమన్నారు.మద్యం పై ఉన్న శ్రద్ధ రైతులపైన లేదని పేర్కొన్నారు.రైతుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతన్నల సంక్షేమపై దృష్టి సారించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు చిన్నరామిరెడ్డి,సత్యసాయి జిల్లా అధ్యక్షుడు గజ్జలయ్య గారి సజ్జారెడ్డి,చిత్తూరు జిల్లా అధ్యక్షుడు బండ్ల సుబ్బరాయులు,డిసిసి ఉపాధ్యక్షుడు చెన్నకృష్ణ,రాజంపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కాలువపల్లి భాస్కర్,సీనియర్ నాయకులు దారా పారేశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చొరవ చూపండి

ఉంచినందుకు సిబ్బందిని అభినందించారు.స్టేషన్ భూమిని సర్వే చేయించి చుట్టూ కంచె వేయాలని ఆదేశించారు.స్టేషన్ ముందర ఉన్న ఖాళీ స్థలాన్ని పెట్రోల్ బంక్ ఏర్పాటు కొరకు ఎస్పీ పరిశీలించారు.సిబ్బందితో వన్-టు-వన్ ఇంటరాక్షన్ చేసి,వారి ఆరోగ్యం,కుటుంబ పరిస్థితులు తెలుసుకున్నారు.విధుల్లో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.రాబోయే పంచాయతీ ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో విజిబుల్ పోలీసింగ్ పెంచాలని ఆదేశం.ట్రబుల్ మాంగర్లు గుర్తించి మండల రెవెన్యూ కార్యాలయంలో బైండోవర్ చేయాలని సూచించారు.ప్రతి మంగళవారం రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు.డయల్ 112 ఫోన్ కాల్స్ ఆలస్యం లేకుండా వెంటనే అటెండ్ చేయాలని ఆదేశించారు.రాత్రివేళల్లో గస్తీ పెంచి విజిబుల్ పోలీసింగ్ ఖచ్చితంగా ఉండాలని స్పష్టం చేశారు.మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదని,బెల్ట్ షాపులు ఎక్కడా లేకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ముదివేడు పరిధిలో రోడ్డు ప్రమాదాలు అధికంగా నమోదవుతున్నందున డ్రంక్ అండ్ డ్రైవ్,మైనర్ డ్రైవింగ్,హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం,ఓపెన్ డ్రింకింగ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని,మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు త్వరగా దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ వేయాలని ఆదేశించారు.అంగళ్లు చుట్టుపక్కల సీసీ కెమెరాలు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు.ముదివేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని హాస్టల్స్‌లో ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు.స్టేషన్ పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇరువురు దొంగలు అరెస్టు

- 310 గ్రాముల బంగారు, 150 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ కృష్ణమోహన్




రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: పలు ప్రాంతాలలో బంగారు, వెండి ఆభరణాల చోరీలకుపాల్పడ్డఇరువురు దొంగలను అరెస్టు చేసినట్లు రాయచోటి డీఎస్పీ కృష్ణమోహన్ తెలిపారు. ఆదివారం రాయచోటి అర్బన్ పోలీస్‌స్టేషన్లో నిందితులు, చోరీలకు పాల్పడ్డ బంగారు, వెండి ఆభరణాల వివరాలను డీఎస్పీకృష్ణమోహన్అర్బన్‌సీఐబివి చలపతితో కలిసి వెల్లడించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ కడప ఆగాడి సెంటర్ కు చెందిన షేక్ నమాస్ అలియాస్ మస్తాన్‌పై రాయచోటి అర్బన్ పోలీసే స్టేషన్లో నాలుగు కేసులు ఉండగా ప్రొద్దుటూరు ఒన్ టౌన్, టూ టౌన్, బనగానపల్లి, యర్రగుంట్ల, మైదుకూరు, జమ్మలమడుగు, ఖాజీపేట పోలీస్ స్టేషన్లలో 9 దొంగతనం కేసులు ఉండగా కడప. జిల్లాలో మరో మూడు ప్రాంతాలలో దొంగతనాలు చేసినట్లు తెలిపారు. ఇతని వద్ద నుండి 215 గ్రాముల బంగారం, 150 గ్రాముల వెండి ఆభరణాలను రికవరీ చేయగా వీటి విలువ సుమారు రూ.21.30 లక్షలు ఉండగా రాయల్ ఎన్ఫీల్డ్ జిటి ట్విన్ మోటార్ సైకిల్ కూడా స్వాధీనం చేసుకున్నట్లుతెలిపారు. అదే విధంగా కడప టౌన్ మోచంపేటకు చెందిన మహమ్మద్ అలీజబ్రి అలియాస్‌షేక్‌మహమ్మద్ రెహమాన్ అలియాస్ అబ్దుల్లా అలియాస్ సోహెల్పై రాయచోటి అర్బన్, చెన్నూరు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉండగా ఇతని వద్ద నుండి 95 గ్రాముల మూడు తాళిబొట్లు, చైన్లు స్వాధీనం చేసుకోగా వీటి విలువ సుమారు రూ.9.50 లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితులను అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన అర్బన్ సీఐ చలపతి, ఎస్ఐ లు బాలకృష్ణ, అబ్దుల్‌జహీర్,రామకృష్ణ,సిబ్బంది అమరనాథ్, బాజ్జీ, రామకృష్ణ, సురేంద్ర, సీసీఎస్ సిబ్బంది బర్కత్, మహేంద్రలను రాయచోటి డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

